RNI-TELTEL/2017/72695

శుభ

# తెలంగాణ

29 అక్టోబర్ 2022

శనివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :241

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను....

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

8142325167


## యాదాద్రిలో తడి బట్టలతో ప్రమాణం చేసిన బండి సంజయ్



వివరాలు2లో..

- టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుతో తమకు సంబంధం లేదన్న సంజయ్
- ఇదే విషయంపై తాను యాదాద్రిలో ప్రమాణం చేస్తానని వెల్లడి
- టీఆర్ఎస్ కు కూడా సంబంధం లేదంటే కేసీఆర్ ప్రమాణం చేయాలని డిమాండ్
- లక్ష్మీనరసింహ స్వామి పాదాల వద్ద ప్రమాణం చేసిన బీజేపీ నేత
- ఫామ్ హౌస్ డీల్ తో తమకు సంబంధం లేదని ప్రమాణం చేసిన వైనం

## BJP, RSS దేశంలో విధ్వంసం సృష్టిస్తున్నాయి



వివరాలు2లో..

దేశంలో విధ్వంసం సృష్టిస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అలాంటి బీజేపీకి మద్దతు పలుకుతుందన్నారు. ఉభయ సభల్లో బీజేపీకి, టీఆర్ఎస్ మద్దతుగా ఉందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రాహుల్ భారత్ జోడో యాత్ర కొనసాగుతుంది. ధరణి పోర్టల్ పై రాహుల్ కీలక కామెంట్స్ చేశారు. ప్రతి రోజు సాయంత్రం సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ చూస్తారని.. ఎక్కడెక్కడ భూములున్నాయి.. ఎవరి భూములు

## నక్సలిజం అంతు చూడాల్సిందే

- నక్సల్స్ యువతను పక్కదోవ పట్టిస్తారన్న ప్రధాని
- దేశ వ్యాప్తంగా పోలీసులకు ఒకే రకమైన యూనిఫాం ఉంటే బాగుంటుందని సూచన
- సోషల్ మీడియాను తక్కువగా అంచనా వేయొద్దని హెచ్చరిక



దేశంలో నక్సలిజం ఏ రూపంలో ఉన్నా దాని అంతు చూడాల్సిందేనని ప్రధాని మోదీ అన్నారు. నక్సల్స్ గన్నులు పట్టుకోగలరు, పెన్నులు పట్టుకోగలరని... యువతను పక్కదోవ పట్టించగలరని చెప్పారు. రాష్ట్రాల హోంమంత్రులు, డీజీపీలతో నిర్వహించిన చింతన్ శిబిరంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యువత భావోద్వేగాలను వాడుకుని దేశ సమైక్యతను దెబ్బ తీసేందుకు యత్నించేవారిని ఓడించేందుకు మన బలగాలు మేధోశక్తిని పెంచుకోవాలని చెప్పారు. దేశ వ్యాప్తంగా పోలీసులకు ఒకే రకమైన యూనిఫాం ఉంటే బాగుంటుందని మోదీ అన్నారు. దేశ వ్యాప్తంగా పోస్ట్ బాక్స్ ను ఎలా గుర్తు పట్టగలమో... అదే విధంగా పోలీస్ యూనిఫాంను కూడా గుర్తించగలిగేలా ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్లను బహుళ అంతస్తుల్లో నిర్మించాలని సూచించారు. కింద అంతస్తులో పోలీస్ స్టేషన్ ను నిర్వహించాలని... పై అంతస్తుల్లో పోలీసుల నివాస సముదాయాలు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అప్పుడు పోలీసులు నగరాలకు దూరంగా ఉండటం తగ్గుతుందని తెలిపారు.

వివరాలు2లో..

## టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేంత అవసరం లేదు



ఎమ్మెల్యేల కొనుగోలుల విషయంలో తమకు సంబంధం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎవరో

వివరాలు2లో..

# ఫామ్ హౌస్ లో సీసీ కెమెరాలు, రికార్డింగ్ వ్యవస్థ ముందే అమర్చారా?

- ఎమ్మెల్యేల కొనుగోలు కేసు నిందితులకు రిమాండ్ తిరస్కరించిన ఏసీబీ కోర్టు
- ఏసీబీ కోర్టు నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేసిన సైబరాబాద్ పోలీసులు
- నిందితులు 24 గంటల పాటు హైదరాబాద్ ను వీడరాదని హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ శనివారానికి వాయిదా
- ఎమ్మెల్యేల కొనుగోలుపై ముందస్తు సమాచారంతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్న ఏజీ



టీఆర్ఎస్ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు జరిగిన యత్నంపై శుక్రవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో అరెస్టయిన నిందితులకు కస్టడీని నిరాకరించిన ఏసీబీ కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సైబరాబాద్ పోలీసులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన హైకోర్టు పోలీసులకు ఓ కీలక ప్రశ్న సంధించింది. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారానికి వేదికగా నిలిచిన ఫామ్ హౌస్ లో సీసీ కెమెరాలు, రికార్డింగ్ వ్యవస్థను ముందే ఏర్పాటు చేశారా? అని హైకోర్టు ప్రశ్నించింది. నిందితులు 24 గంటల వరకు హైదరాబాద్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా నిందితులు తమ అడ్రెస్ లను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కు ఇవ్వాలని సూచించింది. ఈ పిటిషన్ పై తదుపరి విచారణను శనివారానికి వాయిదా వేసింది.విచారణ సందర్భంగా తెలంగాణ అడ్వొకేట్ జనరల్ పలు కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు నిందితులు యత్నించారని ఆయన తెలిపారు. ఇందుకోసం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లను ఆఫర్ చేశారని అన్నారు. సీబీఐ, ఈడీ కేసుల నుంచి కూడా తప్పిస్తామని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను నిందితులు ప్రలోభపెట్టారని కోర్టుకు తెలిపారు. ఈ వ్యవహారంపై ముందుగానే పూర్తి వివరాలు తెలియడంతో ఫామ్ హౌస్ లో సీసీ కెమెరాలు, రికార్డింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి నిందితులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు. అయినా ప్రతి కేసులో 41ఏ సీఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదని కూడా ఏజీ కోర్టుకు తెలిపారు.

## రైతులతో కలిసి పత్తేరిన కేఏపాల్



మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ చాలా ఉత్సహంగా పాల్గొంటున్నారు. తనదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న డాన్స్ చేస్తూ, చెప్పులు కుడుతూ కనిపించిన పాల్... తాజాగా రైతుగా మారారు. తలకు కండువా ధోతి కట్టుకుని సైకిల్ ఎక్కారు.

వివరాలు2లో..

## రూ. 200 పెన్షన్ రూ.2016 చేసింది కేసీఆరే



నాగార్జున సాగర్, హుజురాబాద్ లో ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామో.. అదే విధంగా మునుగోడును కూడా అభివృద్ధి చేసుకుందామని మంత్రి తలసాని శ్రీనివాస్ అన్నారు. మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా హైదరాబాద్ లో నివసిస్తున్న.. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నాంపల్లి టౌన్, మర్రిగూడ కు చెందిన ఓటర్లతో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమం

వివరాలు2లో..

## ఇచ్చిన ఏ ఒక్క హామీని కేసీఆర్ నెరవేర్చలేదు



**జగిత్యాల జిల్లా :** ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కేసీఆర్ నెరవేర్చలేదని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, పోడు పట్టాలు, సున్నా వడ్డీకి రుణాలు అని చెప్పి కేసీఆర్ మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రస్థాన యాత్రలో భాగంగా మల్లాపూర్ మండల కేంద్రంలో షర్మిల పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా షర్మిల టీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతు బంధు డబ్బు బ్యాంకుల నుంచి తెచ్చుకున్న రుణాలకు వడ్డీ కట్టడానికే సరిపోతోందని చెప్పారు. కేసీఆర్ పాలనలో ఎనిమిదేళ్లుగా ఎందరో రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. లక్షల కొద్దీ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా.. ఉద్యోగాలు ఇవ్వడం మాత్రం కేసీఆర్ కు చేతకావడం లేదని విమర్శించారు. కళ్ల ముందే

వివరాలు2లో..

## నిజంగా ఫాంహౌజ్ లో డబ్బు దొరికితే బయటపెట్టాలి



మునుగోడులో ఓడిపోతామనే భయంతో కేసీఆర్ కొత్త డ్రామాకు తెరలేపారని ఉప ఎన్నిక స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ వివేక్ వెంకటస్వామి అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో బీజేపీకి అసలు సంబంధం లేదన్నారు. ఆ నలుగురు ఎమ్మెల్యేలు బీజేపీకి అవసరం లేదన్నారు. ఈ రోజు లీకైన్ ఆడియోలో మాట్లాడిన వ్యక్తులు టీఆర్ఎస్ మనుషులేనన్నారు.

వివరాలు2లో..

## కేసీఆర్ ఫాంహౌస్ డ్రామా అట్టర్ ప్లాఫ్



**నల్గొండ జిలా :** కేసీఆర్ ఆడిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. ఈ డ్రామాతో సీఎం కేసీఆర్ మీడియా దృష్టిని మళ్లించారేమో గానీ ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారని అర్వింద్ అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు ఉదంతానికి సంబంధించి వరుసగా వీడియోలు, ఆడియోలు రిలీజ్ చేస్తూ టీఆర్ఎస్ నాయకులు డ్రామాను రక్తి కట్టిస్తున్నారని ఆరోపించారు. మునుగోడు బీజేపీ

వివరాలు2లో..

# రూ. 200 పెన్షన్ రూ.2016 చేసింది కేసీఆరే

-మొదటి పేజి తరువాయి

జరిగిన తర్వాత ఇప్పుడు రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలందరికీ తెలుసని మంత్రి తలసాని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 24 గంటల కరెంట్ ఇస్తున్నామని, అలాగే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వటం జరుగుతుందన్నారు. భారతదేశంలో 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన చెప్పారు.

**సంక్షేమ పథకాల అమలు**

మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీటిని అందిస్తున్నామని మంత్రి తలసాని అన్నారు. పేద ప్రజలు తమ పిల్లలకు పెళ్లి చేయడానికి ఇబ్బంది పడుతుంటే.. తెలంగాణ రాష్ట్రం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా మైనార్టీలకు సహాయం అందిస్తోందని చెప్పారు. అలాగే గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్టు ఇస్తున్నామని అనేక రకాలుగా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. గతంలో వృద్ధులకు రూ.200లు ఉన్న పెన్షన్ ను రూ.2016 వరకు తీసుకువచ్చింది తెలంగాణ ప్రభుత్వమేనని చెప్పారు.

**రాజగోపాల్ పై తలసాని ఫైర్**

మునుగోడు ఉప ఎన్నిక రాజగోపాల్ రెడ్డి స్వార్థం వల్లే వచ్చిందని మంత్రి తలసాని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.18 వేల కోట్ల కాంట్రాక్టు తీసుకుని పార్టీ మార్చి.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలోకి వెళ్లారంటూ విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుండి ఇప్పుడు తాము రూ.3000 వేల పెన్షన్ ఇస్తామని బీజేపీ నేతలు ప్రగల్బాలు పలుకుతున్నారని అన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను మంత్రి తలసాని అభ్యర్థించారు.

## యాదాద్రిలో తడి బట్టలతో ప్రమాణం చేసిన బండి సంజయ్

-మొదటి పేజి తరువాయి

టీఆర్ఎస్ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు జరిగిన యత్నం తమది కాదని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రమాణం చేశారు. ఈ మేరకు ఆయన యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో ప్రమాణం చేశారు. ఫామ్ హౌస్ డీల్ కాదని ఈ సందర్భంగా స్వామి వారి పాదాల దగ్గర బండి సంజయ్ ప్రమాణం చేశారు. ఫామ్ హౌస్ వ్యవహారంతో తమకు సంబంధం లేదని ఇదివరకే చెప్పిన సంజయ్... ఆ విషయంపై తాను యాదాద్రిలో ప్రమాణం చేస్తానని.. సీఎం కేసీఆర్ కు దమ్ముంటే ఆయన కూడా వచ్చి ప్రమాణం చేయాలని పిలుపునిచ్చారు.తాను చెప్పినట్లుగా శుక్రవారం బండి సంజయ్ యాదాద్రి బయలుదేరారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి ఆయనకు ఒకింత అడ్డగింత ఎదురైంది. మరోవైపు బండి సంజయ్ కంటే ముందే యాదాద్రి చేరిన టీఆర్ఎస్ శ్రేణులు అక్కడ వెలసిన బీజేపీ జెండాలను చించేశాయి. అయితే ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తాను యాదాద్రి వెళ్లి తీరతానని సంజయ్ తేల్చిచెప్పారు. అనుకున్నట్లుగానే శుక్రవారం మధ్యాహ్నానికి యాదాద్రి చేరిన సంజయ్... ఆలయ స్నానఘట్టంలో స్నానమాచరించి... తడిబట్టలతోనే లక్ష్మీనరసింహ స్వామి వారి పాదాల వద్దకు చేరి ప్రమాణం చేశారు.

## నిజంగా ఫాంహౌజ్ లో డబ్బు దొరికితే బయటపెట్టాలి

-మొదటి పేజి తరువాయి

రామచంద్ర భారతి సీఎం కేసీఆర్ కి కోవర్ట్ అని..బీజేపీతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. నిజంగా ఫాంహౌజ్ లో డబ్బు దొరికితే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మునుగోడు ప్రచారంలో ఉన్న ఆ ఎమ్మెల్యేలు సడెన్ గా ఫాంహౌజ్ లో ఎలా ప్రత్యక్షం అయ్యారని వివేక్ వెంకటస్వామి ప్రశ్నించారు. కేసీఆర్ కి నిజంగా దమ్ము ధైర్యం ఉంటే ఆ నలుగురు ఎమ్మెల్యేలను రాజీనామా చేపించి ఎన్నికలకు రావాలని కేసీఆర్ కి సవాల్ విసిరారు. మునుగోడులో టీఆర్ఎస్ ఓడిపోతుందనే భయంతోనే కేసీఆర్ ఇలాంటి చిల్లర డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతుందనే భయం కేసీఆర్ కు పట్టుకుందన్నారు. ఒకప్పుడు కేసీఆర్ మాట్లాడితే టీవీల ముందు, యూట్యూబ్ లలో వేలల్లో చూసే వాళ్లని..ఇపుడు ఆ పరిస్థితి లేదని అన్నారు.సీఎం కేసీఆర్ కి మునుగోడు ప్రజలు చెంప చెల్లు మనిపించే విధంగా తీర్పు ఇస్తారన్నారు.

## ఇచ్చిన ఏ ఒక్క హామీని కేసీఆర్ నెరవేర్చలేదు

-మొదటి పేజి తరువాయి

నిరుద్యోగులు బలై పోతున్నా ఒక్క నోటిఫికేషన్ కూడా వేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎనిమిదేళ్లుగా ప్రాజెక్టుల పేరు చెప్పి లక్ష కోట్ల రూపాయలు కాజేసిన ఘనుడు కేసీఆర్ అని షర్మిల ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే కేసీఆర్ బయటకి వస్తారని, ఎన్నికలు అయిపోగానే ఫాం హౌజ్ కు వెళ్లిపోతారని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఉన్నా లేనట్లేనన్న షర్మిల... ఆ రెండు పార్టీలు ఏనాడు కేసీఆర్ ఆగడాలు, అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్టీపీకి మద్దతుగా నిలవాలని షర్మిల కోరారు.

## కేసీఆర్ ఫాంహౌస్ డ్రామా అట్టర్ ప్లాఫ్

-మొదటి పేజి తరువాయి

క్యాంప్ కార్యాలయంలో అర్వింద్ మాట్లాడారు. మొన్న వీడియో, ఇవాళ ఆడియోను రిలీజ్ చేసి ప్రజల దృష్టిని మళ్లించడానికి టీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామాకు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని, ఆ వీడియో.. ఆడియో వల్ల తమకు ఏమాత్రం నష్టం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు నిందితులపై ఉన్న చార్జ్ షీట్ ను జడ్జి తిరస్కరించారని.. దీన్ని బట్టే ఇదంతా కేసీఆర్ ఆడుతున్న డ్రామా అని ప్రతి ఒక్కరికీ అర్థమవుతోందన్నారు. బీజేపీ అంటే కేసీఆర్ కు భయం పట్టుకుందని.. అందుకే ఇదంతా చేస్తున్నారని విమర్శించారు.రాజీనామా చేసిన వాళ్లనే బీజేపీలోకి రానిస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా గెలిచే అవకాశం ఉన్న ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి తీసుకొని బై పోల్ కు వెళ్తామని అర్వింద్ ప్రకటించారు. మహిళ అనే సెంటిమెంట్ మునుగోడులో ఏమాత్రం పని చేయదని, సమస్యలు మాట్లాడేవారికే మునుగోడు ప్రజలు ఆదరిస్తారని తేల్చి చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి విజయం తథ్యం అని ధర్మపురి అర్వింద్ ధీమా వ్యక్తం చేశారు.

## BJP, RSS దేశంలో విధ్వంసం సృష్టిస్తున్నాయి

-మొదటి పేజి తరువాయి

లాక్కోవాలని కేసీఆర్ చూస్తారంటూ ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజుల పాలన కొనసాగుతుందని రాహుల్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అటవీ హక్కుల చట్టం పూర్తిగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దళితుల భూములకు వారికే పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. అలాగే %+ూ% లో మార్పులు చేస్తామని, రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. జనం సమస్యలు తెలుసుకునేందుకే ఈ యాత్రను చేస్తున్నాట్టుగా రాహుల్ స్పష్టం చేశారు. భారత్ జోడో యాత్రకు సంపూర్ణంగా మద్దతు పలికినందుకు రాష్ట్ర ప్రజలకు రాహుల్ ధన్యవాదాలు తెలిపారు. రోజు 25 కిలోమీటర్లు నడిచినప్పటికీ శ్రమ , అలసట అనిపించటం లేదన్నారు. ఈ యాత్ర ఎక్కడా ఆగదని కాశ్మీర్ లోనే పూర్తవుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ పేద, బడుగు, బలహీన వర్గాల పార్టీ అన్న రాహుల్... బీజేపీ, టీఆర్ఎస్ రెండు ఒకటేనన్నారు. ఎన్నికల ముందు ఈ రెండు పార్టీలు డ్రామాలాడుతాయన్నారు.

## నక్సలిజం అంతు చూడాల్సిందే

-మొదటి పేజి తరువాయి

పాత వాహనాలను పోలీసులు ఉపయోగించకూడదని... ప్రభుత్వ తుక్కు విధానం ప్రకారం పాత వాహనాల వినియోగానికి దూరంగా ఉండాలని చెప్పారు. సోషల్ మీడియాను తక్కువగా అంచనా వేయొద్దని... తప్పుడు వార్తలతో ప్రజలను గందరగోళానికి గురి చేసే శక్తి సోషల్ మీడియాకు ఉందని అన్నారు. ఏదైనా సమాచారాన్ని ఫార్వర్డ్ చేసే ముందు పది సార్లు చూసుకోవాలని చెప్పారు.

## టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేంత అవసరం లేదు

-మొదటి పేజి తరువాయి

ఏదో మాట్లాడితే మాకేంటి సంబంధమన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వందల కోట్లు ఇచ్చి కొనేంత అవసరం తమకు లేదన్నారు. నెంబర్ 1, నెంబర్ 2 ఎవరు లేరని అంతా భోగస్ అని కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. మునుగోడు ఉపఎన్నికను ఆపాలని ఈసీని కోరలేదని కఠినంగా ఉండాలని మాత్రమే ఈసీని కోరినట్టుగా కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఫామ్ హౌస్ ?లో డబ్బు దొరికితే...అసలు ఎంత దొరికింది? అది ఎక్కడి నుంచి వచ్చింది? అనేది ఎందుకు బయటపెట్టడం లేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

ఎమ్మెల్యేల కొనుగోలుపై ఈసీకి ఫిర్యాదు చేసిన బీజేపీ

ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై బీజేపీ జాతీయ నాయకత్వం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. టీఆర్ఎస్ ఓటమి భయంతో తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు కోసం తమ పార్టీ నాయకులు ప్రయత్నించినట్లు ఆరోపణలు చేస్తున్నందున వాస్తవాలు నిగ్గు తేల్చేందుకు సీబీఐతో విచారణ జరిపించాలని బీజేపీ నాయకులు ఎన్నికల సంఘాన్ని కోరారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, బీజేపీ జనరల్ సెక్రెటరీ అరుణ్ సింగ్ తదితరులు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు.

## ప్రగతి భవన్ లీక్స్..

### పైలట్ రోహిత్ రెడ్డి, రామచంద్ర భారతి ఆడియో !

ఫాంహౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఆడియో లీక్స్ వైరల్ గా మారాయి. ఆడియో క్లిప్స్ ను ప్రగతిభవన్ వర్గాలు లీక్ చేశాయని తెలుస్తోంది. తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, రామచంద్రభారతి మాట్లాడినట్లుగా ఉన్న ఫోన్ రికార్డు బయటికొచ్చింది. ఈ నెల 24కు ముందు ఈ ఆడియో సంభాషణ జరిగినట్లు చెబుతున్నారు. పార్టీ మారడంపై తనను నందు సంప్రదించాడని ఎమ్మెల్యే రోహిత్ అంటున్నట్లుగా ఆడియోలో ఉంది. తనతో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు వస్తారని పైలట్ రోహిత్ రెడ్డి వారితో చెబుతున్నారు. బీజేపీ నేత బీఎల్ సంతోష్ తనకు తెలుసన్నట్లుగా స్వామి మాట్లాడినట్లు ఆడియోలో ఉంది.తనకు ఎదగడానికి అవకాశాలు ఇస్తామన్నారని పైలట్ రోహిత్ అన్నారు. అయితే ఈ టేపుల్లో ఎక్కడా డబ్బుల ప్రస్తావన, బెదిరింపులు లేకపోవడం కీలకంగా మారింది. అయితే డబ్బులిస్తామన్నారని.. బెదిరించారని రోహిత్ ఫిర్యాదు చేసినట్లు %ఖీ×=%లో ఉంది. ముందే ఫోన్లో మాట్లాడితే 26 వరకు రోహిత్ ఫిర్యాదు చేయలేదా అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఈ నెల 24కు ముందే ఫోన్ రికార్డు చేసింది ఎవరన్న ప్రశ్న తెరపైకి వస్తోంది. రాష్ట్ర ఎమ్మెల్యేల ఫోన్లన్నీ పోలీసులతో ట్యాపింగ్ చేస్తున్నారా అన్న అనుమానాలు రాజకీయ వర్గాల్లో పెరుగుతున్నాయి. తమను కొందరు వ్యక్తులు ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించారని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతరావు, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిలు ఆరోపించారు. రూ. 100 కోట్ల ఆఫర్ ఇచ్చారని రోహిత్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఘటన జరిగిన రోజు నుంచి ఆ నలుగురు ఎమ్మెల్యేలు కనిపించకుండా పోయారు.మొయినాబాద్ ఫాంహౌస్ ఘటన తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు నేరుగా ప్రగతిభవన్ కు వెళ్లినట్లు తెలుస్తోంది. కేసీఆర్ తో ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఆయనకు చెప్పినట్లు సమాచారం. ఆ రోజు రాత్రి అక్కడే బస చేసిన నలుగురు ఎమ్మెల్యేలు మరుసటి రోజు ప్రెస్ మీట్ పెడతారని వార్తలు వచ్చాయి. అయితే రోజులు గడుస్తున్నా అలాంటిదేం జరగలేదు. ఇంతకీ ఆ నలుగురు ఎమ్మెల్యేలు ఎక్కడున్నారన్నది ప్రస్తుతం మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. తాజాగా పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఫేస్ బుక్ లో ఓ పోస్టు చేశారు. ఇవాళ పెద్దసారు ప్రెస్ మీట్ ఉంటుందని అందులో రాసుకొచ్చారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ తో పాటు ఆ నలుగురు ఎమ్మెల్యులు మీడియా ముందుకు వచ్చే అవకాశముంది



## రాజాసింగ్ పీడీ యాక్ట్ పిటిషన్ పై హైకోర్టు విచారణ వాయిదా

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్?పై పీడీయాక్ట్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్?పై విచారణను వాయిదా పడింది. ఈ కేసు తదుపరి విచారణ సోమవారం మధ్యాహ్నం 2.30గంటలకు చేపడతామని ప్రకటించింది. తన భర్తపై అక్రమంగా పీడీ యాక్ట్ పెట్టారంటూ రాజాసింగ్ భార్య హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానంలో కౌంటర్ సమర్పించింది. దాన్ని పరిశీలించిన న్యాయమూర్తి కేసును సోమవారానికి వాయిదా వేశారు. ఇదిలా ఉంటే గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై ప్రివెంటీవ్ డిటెన్షన్ యాక్ట్ అమలుకు అడ్వయిజరీ బోర్డ్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. పోలీసులు పెట్టిన పీడీ యాక్ట్‌ను సమర్థిస్తూ తీర్పు వెల్లడించింది. పీడీ యాక్ట్‌ను ఎత్తివేయాలని రాజాసింగ్ భార్య ఉషాబాయి వేసిన రివోక్ పిటిషన్‌ను రిజెక్ట్ చేసింది. పోలీసులు అందించిన సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించింది. సుప్రీంకోర్ట్ ప్రొసీజర్ ప్రకారమే చర్యలు తీసుకున్నారని గుర్తించింది. చర్లపల్లి సెంట్రల్ జైలులో ఉన్న రాజాసింగ్‌పై నిబంధనల ప్రకారం ఏడాది కాలం పీడీ అమలు చేయాలని ఆదేశించింది. బోర్డ్ ఇచ్చిన తీర్పుపై రాజాసింగ్‌తరుపు న్యాయవాది కరుణసాగర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. బోర్డ్ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టుకు వెళ్తామన్నారు. పీడీ యాక్ట్‌ను సవాల్ చేస్తూ ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ ఫైల్ చేశామన్నారు. బోర్డు తీర్పుపై కూడా అప్పీల్‌కు వెళ్తామని చెప్పారు.

## రైతులతో కలిసి పత్తేరిన కేఏపాల్

-మొదటి పేజి తరువాయి

ఆ తరువాత చేనులోకి వెళ్లి రైతులతో కలిసి పత్తి ఏరారు. రైతుల సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. తాను మునుగోడులో పోటీ చేస్తుంది రైతులను ఆదుకోవడానికేనన్నారు. మునుగోడులో తనని గెలిపిస్తే యువత అందరికీ ఉద్యోగాలు ఇస్తానని, మండాలనికో ఆస్పత్రి, కళాశాల నిర్మిస్తానని తెలిపారు.మ్మునుగోడు ఉపఎన్నిక దగ్గర పడుతుడండంతో పార్టీలన్ని జోరుగా ప్రచారం చేస్తున్నాయి. నవంబర్ 3న జరగనున్న ఈ ఉపఎన్నిక ఫలితాలు 6న వెలువడనున్నాయి. కేఏపాల్ తో పాటుగా మొత్తం బరిలో 47 మంది ఉన్నారు. టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి పోటీ చేస్తున్నారు.

## ప్రలోభాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



ఎమ్మెల్యేలకు ప్రలోభాలు విషయంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను బయట పెట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికకు హుజూరాబాద్ ఫలితంతో పోలిక లేదని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన చాడ వెంకట్ రెడ్డి బీజేపీని ఓడించేందుకే మునుగోడులో టీఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నామని పునరుద్ఘాటించారు. రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత స్వార్థంతోనే మునుగొడులో ఉప ఎన్నిక జరుగుతోందన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని చాడ వెంకట్ రెడ్డి ఆరోపించారు. వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాను కుట్ర పూరితంగా విడుదల కాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం 13 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చివేసిందని చాడ వెంకట్ రెడ్డి విమర్శించారు.

## స్టీఫెన్ రవీంద్రపై చర్యలు తీసుకోండి...

### ఈసీకి రఘునందన్ రావు ఫిర్యాదు



టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర చట్ట విరుద్ధంగా వ్యవహరించారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీజేపీ ప్రతిష్టను దెబ్బ తీసేలా ఆయన ప్రవర్తించారని మండిపడ్డారు. ఈ మేరకు ఎమ్మెల్యే రఘునందన్ రావు కేంద్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు ఉదంతం ఓ పెద్ద జిమ్మిక్కు అని ఈసీకి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఇప్పటికే ఈడీకి ఫిర్యాదు చేశామని, అందుకు సంబంధించిన కాపీని లేఖకు జతపరచామని రఘునందన్ రావు తెలిపారు.మునుగోడు ఎన్నికలో టీఆర్ఎస్ గెలిచేందుకు సదరు పోలీసు అధికారి సహకరిస్తున్నారని కంప్లైంట్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగేలా చూడాలని, సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు ఈసీని కోరారు.

# నరేంద్ర మోడి చేనేత ఉత్పత్తుల పై జీఎస్టీ రద్దు చేయాలి

## ఉత్తరం పోస్ట్ కార్డ్ ద్వారా పంపిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

రాష్ట్రంలోని నేతన్నలతోపాటు చేనేత వస్త్రాలపై ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరు ప్రధానికి పోస్ట్ కార్డు రాయాలన్న మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు 5 శాతం జీఎస్టీని రద్దు చేయాలని మరియు చేనేత సమస్యలపై చండూర్లోని నేతన్నలతో కలిసి ప్రధాన మంత్రికి చీఫ్ విప్ పోస్ట్ కార్డును రాసారు.తను రాసిన పోస్ట్ కార్డులో ప్రధానంగా చేనేత వస్త్రాలు, చేనేత ఉత్పత్తులపై ఉన్న ఐదు శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాను రాసిన పోస్ట్ కార్డుతో పాటు చేనేత కుటుంబ సభ్యులు రాసిన పోస్ట్ కార్డులను ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపనున్నట్లు చీఫ్ విప్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకుల ఎలుబడిలో ఆత్మహత్యలే అంతిమంగా సాగిన చేనేత బతుకులను నేడు రాష్ట్రం సాధించుకున్నంక బాగు చేసుకున్న విధానం మరువలేనిదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి చేయూత నిచ్చేందుకు అనేక ప్రయత్నాలు చేసింది.అందులో భాగంగానే గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీని 10,500 కుటుంబాలకు చేయడం జరిగిందన్నారు.మళ్ళీ చేస్తామని కూడా కేటీఆర్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా చీఫ్ విప్ గుర్తు చేశారు.అలాగే ముడి సరుకులపై రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీని కూడా కల్పించి చేనేతకు చేయుతనిచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలుస్తుంటే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని విధించి గుదిబండను మోపుతుందన్నారు.అందుకే మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు నేతన్నకు అండగా రాష్ట్ర వ్యాప్తంగా



పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని నిర్వహించి చేనేత మరియు జౌళి ఉత్పత్తులపై కేంద్రం 5 శాతం జీఎస్టీని రద్దు చేసే వరకు ఉద్యమిద్దమన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ప్రారంభించారు. గ్రామానికి చెందిన పొంగులేటి వీరాభిమానులు షేక్. యాకూబ్ పాషా,రాగం నాగరాజు దాతల సహకారంతో ఈకార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పొంగులేటి రెండు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితులని,ఆయన జన్మదిన వేడుకలు వాడవాడల జరుపుకోవడం సంతోషకరమన్నారు,రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ,మాజీ ఎంపీటీసీలు తుమ్మలపల్లి సత్యవతి,తాళ్ల జోసెఫ్, టిఆర్ఎస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు,తుమ్మలపల్లి రమేష్,పొన్నం కృష్ణయ్య, లక్ష్మారెడ్డి,కేశవరెడ్డి,మారెళ్ళ మల్లికార్జునరావు,గోవిందు నరసింహారావు,పులి వెంకట నరసయ్య,షేక్ యాకుబ్ పాషా,యం డి బాబు,షేక్. మైమూద్ పాషా,చింతల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రిక్షా కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న రాంకీ సంస్థ.....

- రాంకీ సంస్థ తో కలిసి పని చేయలేం: కాప్రా సర్కిల్ స్వచ్ఛ ఆటో టిప్పర్, రిక్షా కార్మికుల సంఘం..
- కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన సంఘం నాయకులు....
- గత 23 సంవత్సరాల నుండి చెత్త రిక్షాల మీద ఆధారపడి ఉన్నాం....



(కాప్రా /శుభ తెలంగాణ)
శుక్రవారం కాప్రా సర్కిల్ ఆటో టిప్పర్, రిక్షా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్.శంకర్ కు వినతి పత్రం అందజేసిన సంఘం నాయకులు.ఈ సందర్భంగా సంఘం నాయకులు చిన్న నరసింహ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా చెత్త రిక్షాలపై ఆధారపడి తమ జీవనం సాగిస్తున్నామని 23 సంవత్సరాల క్రితం నెలకు ఐదు రూపాయల నుండి మొదలుపెట్టామని అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో చెత్త రిక్షా కార్మికులకు 2015 లో సబ్సిడీ ద్వారా ఆటోలు ఇవ్వడం జరిగిందని. కానీ ఇప్పుడు గత కొద్ది రోజులుగా రాంకీ అనే ప్రైవేట్ సంస్థ వారు మా రిక్షా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని. అయితే ఎన్నో సంవత్సరాల నుండి చెత్త సేకరణ జీవనోపాధిగా భావించి పనిచేస్తున్నామని.గతంలో ప్రభుత్వం ఆటోలను అందించినప్పుడు రాంకీ సమస్త తో కలిసి పని చేయాలని చెప్పలేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇదే విషయమై లికిత పూర్వకంగా కాప్రా మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందించి వారు ఎదుర్కొనే సమస్యలను వివరించామని పేర్కొన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రాంకీ సంస్థకు చెత్త రిక్షాలను అప్పగించవద్దని కోరారు. అలాగే రాంకీ గో బ్యాక్ అంటూ నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఏం వీరయ్య, అధ్యక్షులు ఎం. వీరబ్రహ్మయ్య, ఉపాధ్యక్షులు చిన్న నరసింహ, ప్రధాన కార్యదర్శి రవి, సంయుక్త కార్యదర్శి వి.నరేష్, కోశాధికారి జె. కిరణ్,కార్యవర్గ సభ్యులు వి.రాఘవేంద్ర,ఎం.రామచంద్ర,టీ.వీరేష్, సలహాదారుడుడి.నర్సింహా,కే.భద్రి,రంగన్న..

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి.పేట్-బషీరాబాద్ సి.ఐ.ప్రశాంత్.





పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైబరాబాద్ సీ.పీ స్టీఫెన్ రవీంద్ర డీ.సీ.పీ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు పేట్-బషీరాబాద్ పోలీస్ సి.ఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో సుమారు 80 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసారు.ఈ కార్యక్రమాన్ని జీడిమెట్లలో సరోజినీ గార్డెన్ లో ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిభిరంలో ట్రాఫిక్ సి.ఐ.రాజు పాల్గొని రక్తాన్ని ఇచ్చారు.వారు మాట్లాడుతూ ఎంతో మంది పేద ప్రజలు రక్తం దొరక్క ప్రాణాలు కోల్పోతున్నారని.అలాంటి ప్రజలకోసమే ఇలాంటి రక్తదాన శిభిరాలను పలు స్వచ్ఛంధ సంస్థలు మరియు వివిధ రంగాల యువకులు నిర్వహిస్తారని అందులో భాగంగా మా పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.స్వచ్ఛంధంగా యువకులు పాల్గొని రక్తదానం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ శిభిరంలో పేట్-బషీరాబాద్ పోలీస్ ఎస్.ఐ లు మల్లేశం.రాంనారాయణ మరియు పోలీస్ సిబ్బంది యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చినికి చినికి గాలి వాన లాగా మారబోతుందా..?

**జవహర్ నగర్ మేయర్ ని గద్ద దింపే ప్రయత్నం జరుగుతుందా...?**

**కౌన్సిల్ సమావేశం బహిష్కరణ వెనుక ఆంతర్యం ఏమిటో...?**

**ముకుమ్మడిగా కార్పొరేటర్లు శ్రీశైల మల్లన్న దర్శనం చేసుకోవడంలో అనేక సందేహాలు......**




(జవహర్ నగర్ / శుభ తెలంగాణ)
గత కొద్ది రోజులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్పొరేటర్లు అసంతృప్తితో ఉన్నారని మేయర్, డిప్యూటీ మేయర్ తప్పితే ఇతర నాయకులకు ప్రాధాన్యత దక్కడం లేదని అలాగే నిధుల కేటాయింపులోను అవకతవకలు జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో మరి కొన్ని రోజుల్లో కార్పొరేటర్లు అందరూ కలిసి అవిశ్వాస తీర్మానానికి సిద్ధమవుతున్నట్లు వార్తలు చెక్కర్లు కొడుతున్న పరిస్థితి.జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎవరికి వారే యమునా తీరే గా వ్యవహరిస్తున్న వైనం.ఈ పుకార్లు నిజమా, కాదా.? అని తెలుసుకోవడానికై శుభ తెలంగాణ విలేకరి ఆరోపణలపై వివరణ కోరడానికి ప్రయత్నించిన స్పందించని కార్పొరేటర్లు.ముకుమ్మడిగా కార్పొరేటర్లు శ్రీశైల మల్లన్న దర్శనం చేసుకోవడంలో అనేక సందేహాలు.జవహర్ నగర్ వర్గ పోరు తారస్థాయికి చేరుకుంటుందా.? ఈ పూర్తి వ్యవహారంలో తెర వెనక చక్రం తిప్పుతున్న ప్రముఖ ప్రజా ప్రతినిధి ఎవరో త్వరలో నిజా నిజాలు ప్రజల ముందు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నా శుభ తెలంగాణ నిఘా టీం వరుస కథనాలతో మీ ముందుకు...

## రాష్ట్రస్థాయి పోటీలకు గుడ్ న్యూస్ పాఠశాల విద్యార్థులు



టియల్ పేట గుడ్ న్యూస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. కొత్తగూడెంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన రేవంత్,దినేష్ కార్తీక్ అభిలాక్షి భాయ్,ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు జగిత్యాలలో నవంబర్ లోజరిగే పోటీల్లో ఆడనున్నారు ఆ విద్యార్థులతోపాటు పీఈటి లక్ష్మణ్ ను, కరస్పాండెంట్ సిస్టర్ నిజవర,ప్రిన్సిపాల్ సిస్టర్ బ్రిటో అభినందించారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలు టీఆర్ఎస్ ను ఓడించాలి

- రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయటంలో పూర్తిగా విఫలం
- నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయలేదు
- రైతులకు లక్ష రూపాయల లోపు రుణాలు మాపి లేదు
- నిరుపేదలకు మూడెకరాలు భూమి ఏమాయ
- ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు పెట్టింది తిప్పలు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్యగౌడ్



మంచాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అమిలు అమలు చేయటంలో పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు ముఖ్యంగా రైతులకు లక్ష రూపాయల లోపు రుణాలు మాపి చేస్తాను అని మాపి చేయలేదు నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయలేదు భూమి లేని దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయలేదు రైతుల భూములు సక్రమంగా సారి చేయటానికి పూర్తి స్థాయిలో ధరణి పోర్టల్ అమలు చేయలేదు. మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణ పురం మండలం రాచకొండ ప్రాంతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో తార తరాల నుండి సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న గిరిజన రైతులకు గత ప్రభుత్వాలు పాస్ బుక్ లు పంపిణీ చేసారు రైతులకు అన్ని విధాలుగా హక్కులు కల్పించారు,కాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాచకొండ రైతుల భూమి రికార్డు వివరాలు మొత్తం ఆన్ లైన్ నుండి తొలగించి రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరా అన్యాయం చేసింది. రాచకొండ భూముల కోసం రైతులు ఇప్పట్టికి పోరాటం చేస్తున్న వారికి న్యాయం జరగలేదు అన్నారు.అలాగే మార్రిగూడా మండలం చర్లగూడెం ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోయిన రైతులకు గ్రామాల్లో ఇండ్లు కోల్పోతున్న ప్రజలకు ఇపటి వరకు పూర్తి స్థాయిలో పరిహారం చెలించటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది.అందుకే ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన తెరాసా ప్రభుత్వనికి మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఉప ఎన్నికల్లో ఓడించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పాలి అన్నారు

## మునుగోడు ఇంటింటా ప్రచారంలో కొత్తపల్లి సర్పంచ్ ఎండి హబీబ్

- టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం
- రాష్ట్ర ప్రభుత్వం పథకాలే మునుగోడు ఉప ఎన్నికలో తెరాసా గెలుపు



మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం కొత్తపల్లి సర్పంచ్ ఎండి హబీబ్ ఎర్రగండ్లపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి కారు గుర్తును గెలిపించమని కోరడం జరిగింది.అలాగే మునుగొడు లో ఎటు తిరిగి అడిగిన ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలిపిస్తామన్నారు. అనంతరం సర్పంచ్ హబీబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు,పెన్షన్లు, రైతుబంధు,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా కెసిఆర్ తీర్చిదిద్దారు. మునుగోడు లో ఉప ఎన్నికలో కార్ గుర్తుకు వేసి గెలిపిస్తామని కెసిఆర్ రుణం తీర్చుకుంటామని మునుగోడు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ తెలియజేయడం జరిగింది.

## దేవేందరన్నను సన్మనించిన శ్రీ రాఘవేంద్ర హొటల్ యాజమాన్యం.



మల్లేపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ రాఘవేంద్ర హొటల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు భవన ప్రారంభ వేడుకకు హాజరైన దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వద్య దేవేందర్ నాయక్ గారు. అనంతరం యాజమాన్యం వారిని శాలువాతో ఘనంగా సన్మనించి జ్ఞాపికతో సత్కరించారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
29 అక్టోబర్ 2022
www.subhatelangana.in



# సీసీ రోడ్లు పనులు ప్రారంభం.

## జడ్పిటిసి గుగులోతు.సుచిత్ర బాలునాయక్.





మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో జడ్పీ నిధులతో ప్రతి గ్రామంలో 5 లక్షలతో సిసి రోడ్లను ప్రారంభిస్తున్నామని గూడూరు మండల జడ్పిటిసి గుగులోత్ సుచిత్ర బాలు నాయక్ సిసి రోడ్లను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముందుండి నడిపిస్తున్న ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని సుచిత్ర బాలు నాయక్ కొనియాడారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టినటువంటి ఎన్నో పథకాలను ప్రజల బాగు కోసమే అని ఆమె కొనియాడుతూ,గూడూరు, వడ్డెరిగూడెం, కోబల్ తండా, బ్రాహ్మణపల్లి లలో సిసి రోడ్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నానని నేను అందుబాటులోనే సేవ చేసుకుంటూ ఉంటానని గుగులో సుచిత్ర బాలునాయక్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు నూకల అశోక్, వల్లెపు.శీను,నూకల శీను, ఉప సర్పంచ్ శివరాత్రి.సంపత్, బెజ్జం. రమేష్, బోడ.ఎల్లయ్య, ఓగ్గుల.విజయ్, సంపంగి.రాములు, మరియు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


# మునుగోడు ప్రచారానికి గూడూరు మండల కాంగ్రేస్ పార్టీ.

- పాల్వాయి.స్రవంతి విజయం కోసం పూజలు.



గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ మునుగోడు ప్రచారానికి వెళ్ళే ముందు చౌటుప్పల్ మండలం, ఇప్పర్తి గ్రామంలోని దేవాలయాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పాల్వాయి స్రవంతి గెలుపొందాలని పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి.స్రవంతి గారితో ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, గూడూరు వార్డు సభ్యులు రాసామల్ల యాకయ్య, గోపగాని యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుర.గంగయ్య యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పేరాల.సురేందర్, సూర శ్రీనివాస్ నునావత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే...



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి యొక్క ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా గ్రంధాలయం శాఖ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్ శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు





- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- 18,000 కోట్ల రూపాయల కాంట్రాక్టు కోసం బీజేపీలో చేరి ఉప ఎన్నికకు కారణమైన రాజగోపాల్ రెడ్డిని ఓడించి నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి
- టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు గడపగడపకు చేరుతున్నాయి టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా నాంపల్లి మండలం చిట్టెంపాడ్ గ్రామంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వచ్చేనెల 3న జరగనున్న మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. 18,000 కోట్ల రూపాయల కాంట్రాక్టు కోసం బీజేపీలో చేరి ఉప ఎన్నికకు కారణమైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించి నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని బీడు భూములన్నీ సస్యశ్యామలమయ్యాయని అన్నారు. నిబద్ధత ఉన్న కార్యకర్తలకు టీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ లోని జలదృశ్యంలో టీఆర్ఎస్ పార్టీని ప్రారంభించినప్పుడు అనేక మంది ఉద్యమకారులు టీఆర్ఎస్ కు అండగా నిలిచారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చిన్న మొక్కలా ప్రారంభమైన గులాబీ పార్టీ మహా వృక్షంలా మారిందని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం తీసుకున్న కార్యకర్త ప్రమాదవశాత్తూ మృతిచెందినట్టయితే బాధిత కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేసి గులాబీ పార్టీ బాసటగా నిలుస్తున్నదని చెప్పారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్నారని అన్నారు. అందుకే, యువత పెద్ద సంఖ్యలో టీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలెవరికైనా ఏ ఆపద వచ్చినా ఆదుకుంటున్నారని అన్నారు. 2001, ఏప్రిల్27న ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ గడిచిన 20 ఏండ్లలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కార్యకర్తలను ఆదుకునే స్థాయికి ఎదిగిందని అన్నారు. ఎన్నిక ఏదైనా టీఆర్ఎస్ దూకుడు ప్రదర్శిస్తోందని అన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీఆర్ఎస్ పార్టీ పని చేస్తున్నదన్నారు. త్యాగాల పునాధులపై ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, దళిత బంధు, ఆసరా పెన్షన్, ఓవర్సెస్ స్కాలర్షిప్ వంటి పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉపఎన్నికలో తెరాస విజయమే లక్ష్యంగ ప్రచారం

## నిర్వహిస్తున్న కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి వారి బృందం.





ప్రస్తుతం రాష్టంలో ఉన్న నాయకులంతా మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో బిజీ.బిజీగా ఉన్నారు.కుత్బుల్లాపూర్ నియోజిక వర్గం నుండి స్థానిక ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు.ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ ఆదేశాలతో కుత్బుల్లాపూర్ నియోజిక తెరాస పార్టీ నాయకులూ కార్యకర్తలు.కౌన్సిలర్లు.కార్పొటేటర్లు సుమారు 1000 మందికి పైగా ప్రతి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.కొంపల్లి మున్సిపాలిటీ.దుండిగల్ మున్సిపాలిటీ.నిజాంపేట్ మున్సిపాలిటీ కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ నుండి నాయకులూ.కార్యకర్తలు ఎన్నికల ప్రచారం లో పాల్గొంటున్నారు.కుత్బుల్లాపూర్ నియోజిక వర్గం 130 వ డివిజన్ కార్పొరేటర్ హేమంత-సురేష్ రెడ్డి తన మిత్ర బృందం తో కలిసి అక్కడి డివిజన్ నాయకులూ కార్యకర్తలతో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. వారికీ ఇచ్చిన గ్రామంలో వారు ఇంటి ఇంటికి తిరుగుతూ తెరాస ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చేసిన పరిపాలనను తాను అందించిన పథకాలు ప్రజలకు వివరిస్తూ 3 వ తేదీన జరుగుతున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను కోరుతున్నారు.ఈ ప్రచారం లో రాధాకృష్ణ.విజయ్.శివ వర్మ .ఇన్నారెడ్డి.రాజు గౌడ్.నారాయణ రెడ్డి.శివ గౌడ్. జాంగిర్.నారాయణ.తదితరులు పాల్గొంటున్నారు.

# KCR దిష్టిబొమ్మను దహనం చేసిన చింతపల్లి బీజేపీ

- ఎమ్మెల్యేలను కొనాల్సిన అవసరం భారతీయ జనతా పార్టీకి లేదు:-శివర్ల రమేష్ యాదవ్
- భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు

శివర్ల రమేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మునుగోడులో ఓటమి తప్పదని భయంతో కెసిఆర్ కొత్త డ్రామాకు తెర తీయడం సిగ్గుచేటు. భారతీయ జనతా పార్టీకి పక్కపార్టీ ఎమ్మెల్యేలను డబ్బులు పెట్టి కొనాల్సిన అవసరమే లేదు అన్నారు.డబ్బు దొరికితే ఎందుకు బయట పెట్టలేదు, ఎమ్మెల్యేల కొనుగోలు విషయమై సిట్టింగ్ జడ్జి లేదా సిబిఐతో విచారణ చేయాలి ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొనే అలవాటు కేసిఆర్, TRS పార్టీ కి ఉంది కాబట్టి ఈ కారుకూతలు కుస్తున్నాడు. మునుగోడు లో అన్ని సర్వేలలో టిఆర్ఎస్ పార్టీ ఓటమి చవిచూస్తుందని తేలిన విషయం జీర్ణించుకోక మునుగోడు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొత్త డ్రామా తెరమీద తెచ్చాడు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు కొంకమురళీ,చెన్నకేశవ, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మంగులాల్ నాయక్,పట్నం మహేందర్,శిరమోని,రాజు,సంతోష్,లష్కర్ అక్కోజీ,రాపర్తి సతీష్,నగేష్, మోగిలమోని రవి,బినమోని సాయి,యాచారపు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు పరామర్శ





ఇటీవల అనారోగ్యంతో మరణించిన నున్నా భాస్కర్ రావు, కుటుంబ సభ్యులైన తెరాస మండలాధ్యక్షుడు నున్నా రమణ,జగన్ లను తెరాస మండల ఉపాధ్యక్షుడు కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్ డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో వారి నివాసంలో కలిసి పరామర్శించారు. అనంతరం డోర్నకల్ పట్టణ ఎస్సీ నాయకులు పోకల శేఖర్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శేఖర్ తో కలిసి పార్టీ కోసం పనిచేసిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు .ఆయన వెంట రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నారాయణ, తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మార్వో

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం లోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో మండలం లోని వివిధ గ్రామ లకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మార్వో అమీన్ సింగ్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర%శీ% ఏర్పడిన తర్వాత రాష్ట్రం ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి మరియు సర్పంచ్ వెంకన్న మరియు తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు అమృత రెడ్డి మరియు అధికారులు,తెరాస నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com